# మనం
## నల్లగొండ
సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం | 31 | ఆగస్టు | 2023 | పేజీలు : 6


## ఐడిబిఐ బ్యాంకు ప్రారంభం



**సూర్యాపేట టౌన్ ఆగస్టు 30 మనం న్యూస్:** జిల్లా కేంద్రంలోని కుడ కుడ రోడ్డు, కొత్త బస్టాండ్ ప్రక్కన హైదారాబాద్ జోన్ 100వ శాఖ ఇండస్ట్రీయల్ డెవెలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఐడిబిఐ) నూతన బ్రాంచ్‌ను బ్యాంక్ సిజిఎమ్, జోనల్ హెడ్ శరత్ కామత్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...... 1964 పార్లమెంట్ చట్టం ద్వారా ఏర్పాడిన ఐడిబిఐ బ్యాంక్ 2004 వాణిజ్య బ్యాంక్‌గా మారిందన్నారు. వ్యవసాయ, పారిశ్రామిక, బంగారు ఆభరణాలపై రుణాలను ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీప్యూటి జోనల్ హెడ్ వాసుదేవన్, ఎజిఎమ్ నారెన్, బ్రాంచ్ మేనేజర్ అజిత్‌కూమార్, మేనేజర్ శివాని, కమలాకర్ పాల్గోన్నారు.

# ఎన్నికల ఏర్పాట్ల అంశాలపై సంపూర్ణ అవగాహన పొందాలి

**- జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి**

**భువనగిరి, ఆగస్టు 30 (మనం న్యూస్):** రాబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్లకు సంబంధించిన అంశాలపై సంపూర్ణ అవగాహన పొందాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టరు టి.వినయ్ కృష్ణారెడ్డి నోడల్ అధికారులకు సూచించారు. బుధవారం నాడు కలెక్టరేటు సమావేశ మందిరంలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి వివిధ విభాగాలకు నియమించబడిన నోడల్ అధికారులతో ఆయన మాట్లాడుతూ రాబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్లకు సంబంధించిన అన్ని అంశాల పట్ల సంపూర్ణ అవగాహన పొందాలని సూచించారు. ఇక నుండి ప్రతి వారం ఒక రోజు ఎన్నికల ఏర్పాట్లపై సమీక్షించడం జరుగుతుందని, షెడ్యూలు ప్రకటన అనంతరం రెగ్యులర్ గా సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు. నోడల్ అధికారులు తరచూ ఇసిఐ వెబ్ సైట్ సెర్చ్ చేస్తుండాలని, అప్ డేట్స్ ను పరిశీలిస్తుండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టరు ఎ.భాస్కరరావు, భువనగిరి ఆర్డిఓ అమరేందర్, జిల్లా నోడల్ అధికారులు, భువనగిరి, ఆలేరు నియోజక వర్గాల నోడల్ అధికారులు పాల్గొన్నారు.జిల్లా కలెక్టరు రాబోయే సాధారణ ఎన్నికల నిర్వహణకు సంబంధించి జిల్లా అధికారులను ఎన్నికల నోడల్ ఆఫీసర్లుగా నియామకం గావించారు. ఇవిఎం మేనేజిమెంట్ నోడల్ అధికారిగా అదనపు కలెక్టర్ ఎ. భాస్కరరావు, మ్యాన్ పవర్ మేనేజిమెంట్, ట్రైనింగ్ మేనేజిమెంట్ నోడల్ అధికారిగా డిఇఓ. కె.నారాయణరెడ్డి, మెటీరియల్ మేనేజిమెంట్ నోడల్ అధికారిగా జిల్లా, హ్యాండ్ లూమ్స్ అధికారి కె.విద్యాసాగర్, ట్రాన్స్పోర్టు మేనేజిమెంట్, కంప్లయింట్స్ రిడ్రెసల్, ఓటర్ హెల్ప్ లైన్ మేనేజిమెంట్ నోడల్ అధికారిగా సిపిఓ భూక్యా మాన్యా నాయక్, ఆర్.టి.ఓ. సుదర్శన్ రెడ్డి, కంప్యూటరైజేషన్ సైబర్ సెక్యూరిటీ, ఐటీ నోడల్ అధికారిగా జిల్లా ఇన్ఫర్మేటిక్ అధికారి కె.రాధాకృష్ణ, స్వీప్ నోడల్ అధికారిగా మున్సిపల్ కమీషనర్ బి.నాగిరెడ్డి, లా అండ్ ఆర్డర్ సెక్యూరిటీ ప్లాన్ నోడల్ అధికారిగా అసిస్టెంట్ పోలీసు కమిషనర్ ఎస్.వెంకటరెడ్డి, ఎసిసి నోడల్ అధికారిగా డిపిఓ సునంద, ఎక్స్పెండీచర్ నోడల్ అధికారిగా జిల్లా సహకార అధికారి శ్రీనివాసరావు, బ్యాలెట్ పేపర్,



పోస్టల్ బ్యాలెట్, ఎలక్టోరల్ రోల్స్ నోడల్ అధికారిగా స్పెషల్ డిప్యూటీ కలెక్టరు ఏ.శేఖర్ రెడ్డి, ఎంసిఎంసి నోడల్ అధికారిగా జిల్లా పౌర సంబంధాల అధికారి పి.వేంకటేశ్వరరావు, అబ్జర్వర్స్ నోడల్ అధికారిగా డిఎస్ఓ శ్రీనివాసరెడ్డి, దివ్యాంగుల నోడల్ అధికారిగా జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి రమణి, స్ట్రాంగ్ రూమ్స్, కౌంటింగ్ సెంటర్స్ నోడల్ అధికారిగా జిల్లా యువజన అధికారి కె.ధనంజనేయులు, మెడికల్ నోడల్ అధికారిగా జిల్లా వైద్య అధికారి డాక్టర్ మల్లిఖార్జునరావు, ఫైర్ సేఫ్టీ నోడల్ అధికారిగా జిల్లా ఫైర్ ఆఫీసర్ పి.జయకృష్ణ నియమితులైనారు.

# సీఎం కేసీఆర్ ప్రభుత్వాన్ని భూస్థాపితం చేయాలి

**- టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి**



**చింతపల్లి ఆగస్టు 30 (మనం న్యూస్):** ప్రజా సంక్షేమాన్ని విస్మరిస్తున్న సీఎం కేసీఆర్ ప్రభుత్వాన్ని భూస్థాపితం చేయాలని టి పి సి సి అధ్యక్షుడు ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ విలేకరుల సమావేశంలో బుధవారం ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా వైపల్యం చెందాయని ఆరోపించారు. చింతపల్లి మండలం గోడకొండ్ల గ్రామపంచాయతీలోని వెంకటేశ్వర్ నగర్ (మాల్) పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఊరే లక్ష్మణ్ హైదరాబాద్ స్వగృహంలో కలిశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ..... ప్రాజెక్టుల నిర్మాణం పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ, సంక్షేమ పథకాల విషయంలో కేవలం బీఆర్ఎస్ పార్టీకి చెందిన వారికే..

2లో...

# జిల్లా కేంద్రంలో బీఎస్పీ నేతల అరెస్టు

- స్థానిక జనగాం క్రాస్‌రోడ్డులో బైఠాయించి రహదారి దిగ్భంధం
- జానయ్యపై అక్రమ కేసులను ఎత్తివేయాలంటూ నినాదాలు
- కక్షసాధింపు చర్యలు మంత్రి జగదీష్‌రెడ్డి మానుకోకపోతే బీఎస్పీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలకు సిద్ధం



**సూర్యాపేట ఆగ స్టు 30 మనం ప్రతినిధి:** ఇటీవల మంత్రి జగదీష్‌రెడ్డి సూర్వాపేట జిల్లా కేంద్రంలో డిసిఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్య యాదవ్ పై 70కి పైగా అక్రమ కేసులను పోలీసులతో నమోదు చేయించి కక్ష సాధింపు చర్యలకు దిగుతున్నారంటు జానయ్యకు మద్దతుగా బహుజన్ సమాజ్‌వాది పార్టీ రాష్ట్ర కన్వీనర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కూమార్ పిలుపుమేరకు ఆ పార్టీకి చెందిన నాయకులు కార్యకర్తలు బుధవారం చలో సూర్యాపేట కార్యక్రమంలో భాగంగా మంత్రి జగదీష్‌రెడ్డి క్యాంపు కార్యాలయం ముట్టడించేందుకు జిల్లా నలుమూలల నుండి తరలివచ్చి నిరసన వ్యక్తం చేశారు. మంత్రి క్యాంపు కార్యాలయానికి చేరుకోక ముందే పోలీసులు బిఎస్పీ నాయకులను ఎక్కడిక్కడ అరెస్టులు చేసి సంబంధిత ఠాణాలకు తరలించారు. ఈ సందర్భంగా జనగాం క్రాస్ రోడ్డులో కొంతమంది నాయకులు, కార్యకర్తలు చేరుకుని బిఎస్పీ జెండాలతో రాస్తారోకో నిర్వహించి రోడ్డు పై బైటాయించారు. వెంటనే స్థానిక పోలీసులు అక్కడికి చేరుకుని ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలను అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా బీఎస్పీ నాయకులు మాట్లాడుతూ...... మంత్రి జగదీష్‌రెడ్డి బహుజన్ బిడ్డఅయిన వట్టె జానయ్య యాదవ్‌పై అక్రమ కేసులు పెట్టి కక్షసాధింపు చర్యలకు దిగుతున్నారని, దీనిని వెంటనే ఆపకపోతే రాష్ట్ర వ్యాప్తంగా తమ పార్టీ ఉద్యమం ఉదృతం చేస్తుందని హెచ్చరించారు. గత 9 ఏండ్లుగా మంత్రికి అడుగులో అడుగై ఆయన గెలుపుకోసం ఆహర్నిశలు కృషి చేసిన వట్టె జానయ్య ఇప్పుడు భూ కబ్జా దారుడు ఏలా అయ్యాడో ప్రజలకు సమాధానం చెప్పాలని మంత్రికి సవాలు విసిరారు. బహుజనులకు రాజ్యాధికారం దక్కాలనే ఉద్దేశ్యంతో సూర్యాపేట నియోజకవర్గంలో రాబోయే ఎన్నికల్లో బడుగుబలహీన వర్గాల మద్దతుతో పోటీలో నిలబడతాడనే ఉద్దేశ్యంతో మంత్రి జగదీష్‌రెడ్డి బయపడి ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నాడని విమర్శిం చారు. అంతేకాకుండా జానయ్య అనుచరులను, కుటుంబ సభ్యులను పోలీసులు అరెస్టు చేసి ఎక్కడదా చారో తెలియకుండా మంత్రికి పోలీసులు వత్తాసు పలుకుతూ నియంతలా వ్యవహరిస్తున్నారని ద్వజమెత్తారు. వెంటనే బేషరతుగా మంత్రి ప్రోద్భలంతో పెట్టించిన కేసులను వెనక్కుతీసుకుని జానయ్య తన అనుచరులను విడుదల చేయాలని డిమాండ్‌చేశారు. ఈ ఆరచాక పాలన చేస్తున్న జగదీష్‌రెడ్డి బిఆర్ఎస్ పార్టీకి ప్రజలకు చరమగీతం పాడే రోజులు దగ్గరపడిందని విమర్శించారు. నిరసన తెలిపినవారిలో బీఎస్పీ పార్టీ నాయకులు బుడిగ మల్లేష్, దాసారి శ్రీను, యాతకుల సునిల్, లక్ష్మణ్‌స్టాలిన్, శ్రీనివాస్‌యాదవ్, కావలి మహేష్, భానుప్రకాశ్, ఎర్ర కృష్ణ, రమేష్, శ్రీనివాస్, మహిళనాయకులు ఉప్పల మంజుల, తదితరులు పాల్గోన్నారు. పెన్‌పహాడ్‌లో బిఆర్ఎస్ నాయకులు ఉమ్మడి జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్యయాదవ్ పై కేసులు పెట్టడాన్ని నిరసిస్తు బీఎస్పీ ఆధ్వర్యంలో బుధవారం మంత్రి క్యాంపు కార్యాలయం ముట్టడి పిలుపు మేరకు బయలుదేరిన ఆ పార్టీకి చెందిన మండల నాయకులను, స్థానిక పోలీస్‌స్టేషన్‌కు ముందస్తు అరెస్టు చేశారు. అరెస్టు అయిన వారిలో ఆ పార్టీ నాయకులు రణపంగ శ్రావణ్, బుచ్చిబాబు, రాకేష్, నవీన్, చింటు తదితరులు పాల్గోన్నారు.

# మున్నూరుకాపు జర్నలిస్టుల ప్లినరీని జయప్రదం చేయాలి

**సూర్యాపేట టౌన్ ఆగస్టు 30 మనం న్యూస్:** సెప్టెంబర్ 6న హైదారాబాద్‌లో జరుగు మున్నూరుకాపు తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టు ప్లినరీ సమావేశాన్ని జయప్రదం చేయాలని రాష్ట్ర మున్నూరుకాపు జర్నలిస్టుల సంఘం కో ఆర్డినేటర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు తూడి జనార్ధన్ అన్నారు. బుధవారం పట్టణములోని పబ్లిక్ క్లబ్‌లో ప్లిన రీ సమావేశానికి సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ....... రాష్ట్రంలో పని చేస్తున్న మున్నూరుకాపు జర్నలిస్టుల ఐక్యత తెలియజేసేందుకు ఈ ప్లినరీ సమావేశాన్ని నిర్వహించడం జరుగుతుందని, దీనిలో భాగంగా ప్రస్తుతం జర్నలిస్టులు ఎదుర్కోంటున్న ప్రధాన సమస్యలు హెల్త్ కార్డు, డబుల్ బెడ్‌రూమ్, అక్రిడేషన్, ఇన్స్‌రెన్స్ వంటి సౌకర్యాలను ప్రభుత్వం కల్పించేవిధంగా ప్లీనరీలో తీర్మానం చేయబడుతుందని, దీంతోపాటుగా జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను ఖండిస్తు ప్రత్యేక చట్టం తేవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వీటితో పాటు మున్నూరుకాపు సంఘానికి సంబంధించిన ప్రభుత్వ సంక్షేమ పథకాలలో ముఖ్యంగా మున్నూరు కాపు కార్పోరేషన్ ప్రత్యేకంగా ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని కోరడం జరుగుతుందని పేర్కోన్నారు. అనంతరం మున్నూరుకాపు రాష్ట్ర ఉపాధ్యాక్షుడు పెద్దిరెడ్డి గణేష్ మాట్లాడుతూ..... రాష్ట్రంలో మండల పట్టణ, జిల్లా కేంద్రాలలో సూమారు 5000వేల మందికి పైగా జర్నలిస్టులుగా విధులు నిర్వహిస్తున్న మున్నూరుకాపు సోదరులంతా సంఘటితమై ప్లినరీకి తరలి వెళ్లాలని సూచించారు. ఇందులో భాగంగా ప్రభుత్వం ప్రజలకు వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టులకు ప్రభుత్వం చేయుతను ఇవ్వాలని వారికి రావాల్సిన హక్కులను గుర్తించి అమలు అయ్యేవిధంగా చూడాలని సర్కార్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు జర్నలిస్టు సంఘం వర్కింగ్ ప్రసిడెంట్ కొక్కు ఫణింద్ర, ఆర్గనైజేషన్ సెక్రటరీ బుక్క రాంబాబు, ఉపాధ్యాక్షులు గట్టు ఆశోక్, జైకిసాన్ శ్రీను, కార్యదర్శి చల్ల రామారావు, యూత్ మున్నూరుకాపు అధ్యక్షుడు నల్లకుంట్ల సంధీప్, సెక్రటరీ కొండేటి సతీష్, మహసభ పట్టణ జరనరల్ సెక్రటరీ ఎలిమినేటి రవి పాల్గోన్నారు.



## ఐడిబిఐ బ్యాంకు ప్రారంభం



**సూర్యాపేట టౌన్ ఆగస్టు 30 మనం న్యూస్:** జిల్లా కేంద్రంలోని కుడ కుడ రోడ్డు, కొత్త బస్టాండ్ ప్రక్కన హైదారాబాద్ జోన్ 100వ శాఖ ఇండస్ట్రీయల్ డెవెలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఐడిబిఐ) నూతన బ్రాంచ్‌ను బ్యాంక్ సిజిఎమ్, జోనల్ హెడ్ శరత్ కామత్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...... 1964 పార్లమెంట్ చట్టం ద్వారా ఏర్పాడిన ఐడిబిఐ బ్యాంక్ 2004 వాణిజ్య బ్యాంక్‌గా మారిందన్నారు. వ్యవసాయ, పారిశ్రామిక, బంగారు ఆభరణాలపై రుణాలను ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీప్యూటి జోనల్ హెడ్ వాసుదేవన్, ఎజిఎమ్ నారెన్, బ్రాంచ్ మేనేజర్ అజిత్‌కూమార్, మేనేజర్ శివాని, కమలాకర్ తదితరులు పాల్గోన్నారు.

## యూత్ గ్రామ శాఖ అధ్యక్షుడుగా శ్రీకాంత్



**తిరుమలగిరి ఆగస్టు 30 మనం న్యూస్:** మండల పరిధిలోని గుండెపురి గ్రామ యూత్ కాంగ్రెస్అధ్యక్షుడుగా మేడిదే శ్రీకాంత్ ఎన్ఎస్‌యుఐ గ్రామ శాఖ అధ్యక్షుడుగా అవిరబోయిన సందీప్‌లను బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు గుండెపురి ఎంపిటిసి ధారవత్ జమ్మిలాల్, అంబేద్కర్, మీరేష్, బాలకృష్ణ, శ్రీనివాస్ యాదవ్, కౌన్సిలర్ భాస్కర్ తదితరులు పాల్గోన్నారు.

## స్వయం సేవ సంఘ్ ఆధ్వర్యంలో రక్ష బంధన్



**తిరుమలగిరి, ఆగస్టు 30 మనం న్యూస్:** మండల కేంద్రంలో రాష్ట్రీయ స్వయంసేవ సంఘ్ తిరుమలలో ఎల్సోజు ఆశోక్ ఆధ్వర్యంలో రక్షబంధన్ ఉత్సవాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... అలగ్జెండర్ కోసం రోక్సాన తక్షశిల రాజు అయిన పురుషోత్తముని తన సోదరుడిలా భావించి రాకీ కడుతుందని, విశ్వవిజేతగా నిలువాలనే తలంపుతో గ్రీకు యువరాజు అలగ్జండర్ క్రీస్తు పూర్వం 326లో భారత దేశంపూ దండెత్తుతు వచ్చాడని, అప్పటికే పురుషోత్తముడి పరక్రామల గురించి తెలుసుకున్న రోక్సనా ఆయనను అన్నలా భావించి రాఖీ కడుతుం దని అన్నలా భావించి ఓడిపోతే చంపవద్దని అలగ్జెండ ర్ ఓడిపోతే తనకు చూపోద్దని కోరుతుందని తెలిపారు.

## కిడ్జీ ప్లే పాఠశాల నందు ఘనంగా రక్షాబంధన్ వేడుకలు



**సూర్యాపేట టౌన్ ఆగస్టు 30 మనం న్యూస్:** పట్టణంలోని 45వ వార్డులోని కిడ్జీ ప్లే పాఠశాలలో రాకీ పండుగను పురస్కరించుకుని స్థానిక కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ స్నేహ, సోదర భావం పెంపొందించే విధంగా విద్యార్థులకు రక్షాబంధన్ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు పరస్పరం రాకీలు కట్టుకుని, మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు గండూరి కృపాకర్, కరస్పాండె ంట్ ఉజ్వల్, ప్రిన్సిపాల్ నిత్య, పంతుళ్లు స్వప్న, స్వాతి, తదితరులు పాల్గోన్నారు.

## కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల విదానాలను నిరసించండి



**తిరుమలగిరి, ఆగస్టు30(మనం న్యూస్):** కేంద్రంలోని బీజేపీ రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వాలు అనుసరిస్తు ప్రజా వ్యతిరేక విదానాలను నిరసించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు పిలుపునిచ్చారు. బుధవారం మండలంలో జరిగిన సీపీఎం మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించాయని తెలిపారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో గుమ్మడవెల్లి ఉప్పలయ్య, లింగయ్య, రాయలరాజ్ పాల్గొన్నారు.

## యాదవ కులస్తులను ముందస్తుగా అరెస్ట్

**అడవిదేవులపల్లి ఆగస్టు 30 (మనం న్యూస్ ) :** సూర్యాపేట జిల్లాలో డిసిఎంఎస్ ఉమ్మడి నల్గొండ జిల్లా చైర్మన్ వట్టె జానయ్య యాదవ్ పై అక్రమ కేసులు మోపి అరెస్టు చేసినందుకు నిరసనగా అడవిదేవులపల్లి మండలం నుంచి బయలుదేరిన యాదవ కులస్తులను ముందస్తుగా అడవిదేవులపల్లి పోలీసులు అరెస్టు చేయడం చేసినారు . ఈ సందర్భంగా యాదవ కులస్తులు మాట్లాడుతూ ప్రభుత్వానికి, మంత్రి కి యాదవుల భయం ప్రారంభమైందని,యాదవుల యొక్క ధైర్యం వారు అనుకుంటే ఏదైనా సాధిస్తారనే విషయం తెలుసు కనుకనే ముందస్తుగా అక్రమంగా అరెస్టులను చేస్తున్నారని అన్నారు. అరచేతిని అడ్డుపెట్టి సూర్యకాంతిని ఆపలేనట్లుగానే అరెస్టులతో యాదవుల చైతన్యాన్ని ఆపడం ఎవరి తరం కాదుఅని, ఈ విషయాన్ని ప్రభుత్వం గ్రహించి వెంటనే జరిగిన దానికి క్షమాపణలు చెబుతూ, ఒట్టే జానయ్య యాదవ్ ఎక్కడున్నారో తెలుపాలని డిమాండ్ చేసినారు.

## కేసిఆర్‌కు పాలాభిషేకం



**తిరుమలగిరి ఆగస్టు 30 మనం న్యూస్:** తెలంగాణ సాంస్కృతిక సారధి జిల్లా కళాకారుల ఆధ్వర్యంలో బుధవారం ముఖ్యమంత్రి కేసిఆర్, మంత్రులు శ్రీనివాస్‌గౌడ్, జగదీష్‌రెడ్డి, సాంస్కృతిక చైర్మన్ ఎమ్మెల్యే రసమయి కిషన్, స్థానిక ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కూమార్‌ల చిత్ర పటాలకు మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాకారులు శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ..... కళాకారులకు పిఆర్‌సి జీఓ అమలు చేసేందుకు కృతజ్ఞతలు తెలుపుతూ రాష్ట్ర ఏర్పాటులో కీలకంగా పని చేసిన కళాకారుల సేవలను గుర్తించి ఉద్యోగాలు ఇచ్చిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదేనని, అదేవిధంగా ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా 30 శాతం పిఆర్‌సిని ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కళాకారులు గడ్డం ఉదయ్, రాము, సుధాకర్, నరేందర్, ఉపేందర్, మంజుల, నాగలక్ష్మి తదితరులు పాల్గోన్నారు.

## చికిత్స పొందుతు వ్యక్తి మృతి



**ఆత్మకూర్ ఎస్ ఆగస్టు 30 మనం న్యూస్:** రోడ్డు ప్రమాదంలో గాయాలపాలై చికిత్స పొందుతు వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని పాతర్లపహాడ్ గ్రామానికిచెందిన పెద్దింటి లింగమల్లు(38) ఈ నెల 20 తేదిన సూర్యాపేటలో నిర్వహించిన సిఎం కేసిఆర్ ప్రగతినివేధిక సభకు తన స్వంత ద్విచక్ర వాహనంపై వెళ్లి తిరిగి స్వగ్రామానికి వస్తుండగా నిమ్మికల్ శివారులో వాహానం అధుపుతప్పి కిందపడటంతో తల, కాళ్లు, చేతులకు బలమైన గాయాలు కావడంతో వెంట నే సూర్యాపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం కొరకు అక్కడి నుండి హైదారాబాద్ యశోద ఆసుప్రతికి తరలించి చికిత్స తీసుకుని అనంతరం ఖమ్మంలోని తెలంగాణ ఆసుపత్రిలో చేరారు. అక్కడే చికిత్స పొందుతున్న లింగమల్లు బుధవారం మృతి చెందారు. మృతుని భార్య సుజాత పిర్యాధుమేరకు కేసును నమోదు చేసి, ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకట్‌రెడ్డి తెలిపారు. మృతునికి కుమారుడు, కూతురులు ఉన్నారు.

# సీఎం కేసీఆర్ ప్రభుత్వాన్ని భూస్థాపితం చేయాలి

**– టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి**

**చింతపల్లి ఆగస్టు 30 (మనం న్యూస్):** ప్రజా సంక్షేమాన్ని విస్మరిస్తున్న సీఎం కేసీఆర్ ప్రభుత్వాన్ని భూస్థాపితం చేయాలని టి పి సి సి అధ్యక్షుడు ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ విలేకరుల సమావేశంలో బుధవారం ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా వైఫల్యం చెందాయని ఆరోపించారు. చింతపల్లి మండలం గోడకొండ్ల గ్రామపంచాయతీలోని వెంకటేశ్వర్ నగర్ (మాల్) పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఊరే లక్ష్మణ్ హైదరాబాద్ స్వగృహంలో కలిశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ..... ప్రాజెక్టుల నిర్మాణం పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ, సంక్షేమ పథకాల విషయంలో కేవలం బీఆర్ఎస్ పార్టీకి చెందిన వారికే అందించడం భావ్యం కాదన్నారు. డిండి ఎత్తిపోతల ప్రాజెక్టు నిర్మాణ పనులు పూర్తిస్థాయిలో నిర్వహించకుండా నిలిపివేయడం సరికాదన్నారు. భూములు కోల్పోయిన రైతులకు పోషిస్తాయిలో నష్టపరిహారం చెల్లించి సత్వరమే పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. నల్లగొండ, సూర్యాపేట మిర్యాలగూడ, నాగార్జునసాగర్ దేవరకొండ, భువనగిరి, మునుగోడు నియోజకవర్గాలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను సంపూర్ణ మద్దతు ప్రకటించి గెలుపునకు కృషి చేయాలన్నారు. వచ్చే ఎన్నికల్లో సీఎం కేసీఆర్ ప్రభుత్వాన్ని భూస్థాపితం చేసేందుకు ప్రజలందరూ సంఘటితం కావాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఏఐసిసి అధినేత్రి సోనియా గాంధీ నేతృత్వంలో ప్రకటిస్తే కెసిఆర్ కేవలం కుటుంబ పరిపాలన చేస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారని ఎద్దేవా చేశారు. ప్రజా సమస్యల సాధన కోసం కాంగ్రెస్ పార్టీ ప్రజలకు నిరంతరం అండగా ఉంటుందని స్పష్టం చేశారు.



## వివాహ కార్యక్రమానికి హాజరైన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



**మునుగోడు ఆగస్టు 30(మనం న్యూస్):** మండల పరిధిలోని ఇప్పర్తి గ్రామానికి చెందిన బీజేపీ నాయకులూ బూడిద లింగయ్య యాదవ్ మేనల్లుడి వివాహానికి ప్రియాతమ నాయకులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేసిన జెట్టి గణేష్ ముదిరాజ్



**మునుగోడు ఆగస్టు 30(మనం న్యూస్) :** చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామానికి చెందిన కళ్యాణి అనారోగ్యం సమస్యతో ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స చేయించుకున్నారు వాటికి సంబందించిన మెడికల్ బిల్స్ ,ఆరోగ్య %డ% ఆర్థిక శాఖ మంత్రివర్యులు హరీష్ రావు గారి సహకారంతో ప్రభుత్వానికి పంపి వారికి చేయూతగా వచ్చిన సీఎం రిలీఫ్ ఫండ్ 60,000 వేల రూపాయల చెక్ నేడు వారి స్వగృహానికి వెళ్లి బాధితురాలికి అందజేసిన హరీష్ అన్న సేవ సమితి మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు %దీ=హా% పార్టీ మునుగోడు మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ జెట్టి గణేష్ ముదిరాజ్.
ఈ కార్యక్రమంలో హరీష్ అన్న సేవా సమితి జిల్లా కమిటీ సభ్యులు గోదాల హరీష్ రెడ్డి, %దీ=హా% పార్టీ మునుగోడు మండలం కార్మిక విభాగం అధ్యక్షులు కట్కూరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కిడ్నీ వ్యాధుల సమస్యలపై అవగాహనా సదస్సు



**అడవిదేవులపల్లి, ఆగస్టు 30, (మనం న్యూస్ ):** ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (నేషనల్ ఇన్స్టిట్యూట్ అఫ్ న్యూట్రిషన్)హైదరాబాద్ టీం ఆధ్వర్యంలో బుధవారం అడవిదేవులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గోన్య తాండ గ్రామములో ప్రాజెక్ట్ అసిస్టెంట్ హుస్సేన్ , శ్రావణి , ప్రీతీ, స్వప్న మూత్రపిండ వ్యాధులు వాటి సమస్యల గురించి అవగాహన కార్యక్రమం మరియు పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాలాజీ నాయక్, వైద్యాధికారి %ణతీ% నిపున్ అర్థర్, మౌనిక, %ూచీవీ% సైదమ్మ ఆశాలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నిర్మాణంలో ఉన్న రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలి

**– సెప్టెంబర్ రెండో వారంలో ఐటి హబ్ ప్రారంభం – మున్సిపల్ కమిషనర్ కెవి రమణ చారి**

**నల్గొండ –ఆగస్టు 30( మనం ప్రతినిధి):** నల్లగొండ పట్టణంలో నీ హైదరాబాద్ రోడ్డులో గల ఐటీ హబ్, ఎస్ ఎల్ బి సి కెనాల్ మధ్య ఉన్న రోడ్డు వెడల్పు పనులను త్వరగా పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ కె.వి రమణ చారి సంబంధిత కాంట్రాక్టర్ కు సూచించారు. బుధవారం ఐటి హబ్, రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ రెండో వారంలో ఐటి హబ్ ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు జరుగుతున్నందున ఐటి హబ్ నుండి ఉదయ సముద్రం వరకు జరుగుతున్న రోడ్డు పనులను త్వరగా పూర్తిచేయాలన్నారు. నల్లగొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి ప్రభుత్వంతో చర్చించి రోడ్డు నిర్మాణ పనులకు 30 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయించారని తెలిపారు. పట్టణంలో జరుగు తున్న అభివృద్ధి పనులన్నీ త్వరగా పూర్తి చేయాలి అన్నారు. పాలి టెక్నిక్ కళాశాల పక్కనే ఉన్న వైకుంఠధామంలో కనీస సౌకర్యా లను ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ సిబ్బందికి సూచించారు. మొక్కలు నాటాలని హరితహారం సిబ్బందికి, వీధి దీపాలను ఏర్పాటు చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ తో పాటు మున్సిపల్ ఏఈ దిలీప్, ఎస్ఐ శ్రీనివాస్, రోడ్డు కాంట్రాక్టర్,తదితరులు పాల్గొన్నారు.



## ముందస్తు అరెస్టులు అప్రజాస్వామికం:పిల్లుట్ల శ్రీనివాస్



**కోదాడ,ఆగస్టు 30మనం న్యూస్:** బిఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు అరెస్టులు చేయించడం ఆ ప్రజాస్వామ్యమని కోదాడ నియోజకవర్గం బహుజన్ సమాజ్ పార్టీ ఇన్చార్జ్ పిల్లుట్ల శ్రీనివాస్ అన్నారు. బుధవారం నల్లగొండ జిల్లా డిసిసిబి చైర్మన్ వట్టె జానయ్య యాదవ్ ను బిఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టి నాన ఇబ్బందులకు గురిచేస్తుంది దానికి నిరసనగా బిఎస్పి రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పిలుపు మేరకు సూర్యపేటలో బుధవారం మహాధర్నాను ఏర్పాటు చేసినారు. ఈ ధర్నాకు బిఎస్పీ నాయకులు వెళ్లకుండా ఉదయం నాలుగు గంటలకు పిల్లుట్ల శ్రీనివాస్ నివాసంలో ముందస్తు అరెస్ట్ చేసి పట్టణ పోలీస్ స్టేషన్ తరలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మహాధర్నా విజయవంతం అయితే బిఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం చేసిన అవినీతి అక్రమాలు బయటకు వస్తాయని ఈ ధర్నాను చెడగొట్టాలనే ఉద్దేశంతో ముందస్తు అరెస్టులు చేస్తున్నారని ఆయన అన్నారు. అధికార పార్టీ ధర్నాలు చేస్తే తప్పులేదు కానీ మేము చేస్తే ముందస్తు అరెస్టు చేయడం ప్రజాస్వామ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో నెమ్మాది సురేష్,చంటి తదితరులు లను స్టేషన్ కు తరలించారు.

## మర్రి జనార్ధన్ రెడ్డి పై పి.ఎస్ లో యూత్ కాంగ్రెస్ ఫిర్యాదు



**మర్రిగూడ, ఆగస్టు 30, మనం న్యూస్ :** బీఆర్ఎస్ నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి కాంగ్రెస్ కార్యకర్తల పై చేసిన దుర్భాషలను వ్యతిరేకిస్తూ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివసేన రెడ్డి ఆదేశాల మేరకు మర్రిగూడ మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బేత వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో మర్రిగూడ పోలీస్ స్టేషన్లో స్థానిక ఎస్ఐ కి మర్రి జనార్ధన్ రెడ్డి పై ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కారింగు దేవేందర్ గౌడ్, శ్రీశైలం, మామిడి గణేష్, కోఠం శ్రీను

## కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటా

**– పార్టీ భువనగిరి నియోజకవర్గ నేత పచ్చిమట్ల శివరాజ్ గౌడ్**



**బీబీనగర్:** అనారోగ్య భారిన పడి ఇబ్బందులు ఎదుర్కొంటున్న పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటూ తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని కాంగ్రెస్ పార్టీ భువనగిరి నియోజకవర్గ నాయకుడు పచ్చిమట్ల శివరాజ్ గౌడ్ అన్నారు. బుధవారం పడమటి సోమారం గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ నాయకుడు ఆల్వ బస్వారెడ్డి మృతి చెందాడు. దీంతో మృతదేహానికి శివరాజ్ గౌడ్ నివాళులర్పించి, మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం తన వంతు సహాయంగా రూ. 10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా గ్రామంలోని మరో కార్యకర్త ఎరుపుల వెంకటయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో తన కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 10వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సందిగారి బస్వయ్య, పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్ళ శ్రీనివాస్ గౌడ్, గ్రామశాఖ ఉపాధ్యక్షుడు ఆల్వ రామకృష్ణారెడ్డి, వార్డు సభ్యులు రామ్ కొండల్, ఎలిమినేటి కిషోర్ రెడ్డి, నాయకులు ఆల్వ గోపాల్ రెడ్డి, వెంకటేశ్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు

**చింతపల్లి ఆగస్టు 30(మనం న్యూస్):** అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయమని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. బుధవారం దేవరకొండ మండలం ఉచారాల జర్పుల తండాకు చెందిన 60 కుటుంబాలు దేవరకొండ శాసన సభ్యుడు రవీంద్ర కుమార్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువాలను కప్పి ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ తమ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బీఆర్ఎస్ సర్కార్ చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలు, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై ఇతర పార్టీలకు చెందిన నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో గులాబీ తీర్థం పుచ్చుకుంటున్నారని అని ఆయన అన్నారు. ప్రతి కార్యకర్త కుటుంబానికి గులాబీ పార్టీ అండగా నిలుస్తున్నదని భరోసా ఇచ్చారు. పేద ప్రజలకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం ఉంటుంది అని ఆయన అన్నారు. తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన ఘనత బీఆర్ఎస్ పార్టీది అని ఆయన అన్నారు. గిరిజనుల సంక్షేమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎనలేని ప్రాధాన్యత ఇచ్చామని తెలిపారు. రానున్న రోజుల్లో ఇతర పార్టీల నుంచి కూడా బీఆర్ఎస్ లోకి భారీగా వలసలు ఉంటాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సలహాదారుడు మారుపాకుల సురేష్ గౌడ్, వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు %ువచీ% రెడ్డి, కాశిరెడ్డి రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ బిక్కు నాయక్, జైహింద్ రెడ్డి, దాసు,చందు, సాయిరాం, పాల్గొన్నారు.



## ధర్మపురం గ్రామంలో ముత్యాలమ్మ విగ్రహా ప్రతిష్ట



**మాడుగుల పల్లి ఆగస్టు 30 (మనం న్యూస్ ):** మండలంలోని ధర్మపురం గ్రామంలో ముత్యాలమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమమును బుధవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలు పెద్ద ఎత్తున బోనాలను గ్రామాల్లో వీధులలో ఊరేగింపుగా వెళ్లి మంగళ వాయిద్యాలతో మధ్య ఘనంగా మొక్కులు చెల్లించుకున్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యాదగిరి రెడ్డి, వార్డ్ నెంబర్ రేణుక,మాడుగులపల్లి మండలం యాదవ సంఘం అధ్యక్షులు కన్నెబోయిన నాగరాజు, ఉప సర్పంచ్ కొత్త శీను, గ్రామ శాఖ అధ్యక్షులు రామయ్య, గుట్ట శంకర్ మహిళలు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## డా. 'చెరుకుకు' జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కొండేటి మల్లయ్య

**నకిరేకల్, ఆగస్టు 30 (మనం న్యూస్):**టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ చెరుకు సుధాకర్ జన్మ దినం సందర్భంగా వారి స్వగృహంలో జన్మదిన శుభాకాంక్షలు తెలిపి,శాలువ తో సన్మానించిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి, నకిరేకల్ నియోజవర్గ ఇన్చార్జి కొండేటి మల్లయ్య.ఈ కార్యక్రమంలో టీపీసీసీ డెలికేట్ సుంకరబోయిన నర్సింహ యాదవ్, మాజీ ఎంపీపీ లింగాల వెంకన్న, మాజీ సర్పంచ్ పన్నాల రాఘవరెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి యాస కర్ణాకర్ రెడ్డి, బొప్పని యాదగిరి, పల్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, కడపర్తి గ్రామశాఖ అధ్యక్షుడు తొడుసు సైదులు, పట్టణ మహిళా అధ్యక్షురాలు సురిగి జ్యోతి, యూత్ నాయకులు ఆవుల వేణు, చెర్వు అన్నారం విద్యాకమిటీ చైర్మన్ తేలు నాగరాజు యాదవ్, పాల్గొన్నారు.

## అసత్య ప్రచారాలు నమ్మవద్దు మాజీ ఎంపీపీ పోలగోని సత్యం



**మునుగోడు ఆగస్టు 30(మనం న్యూస్) :** మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేసి మునుగోడు నియోజకవర్గం అసెంబ్లీ స్థానానికి టికెట్ విషయం గురించి మాజీ ఎంపీపీ పోలగొనీ సత్యం చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిత్రపక్షాల నాయకులు టికెట్టు సిపిఐ కి ఇస్తున్నారని అసత్య ప్రచారాలు చేస్తున్నారు కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు ఎలాంటి అపోహలకు గురి కావద్దని టికెట్ విషయం అధిష్టానం చూసుకుంటుందని నియోజకవర్గ మండల నాయకులు సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సురిగి నరసింహ గౌడ్, సీనియర్ నాయకులు పాల్వాయి చెన్నారెడ్డి, నన్నూరి విష్ణువర్ధన్ రెడ్డి, మేక ప్రదీప్ రెడ్డి, ఎంపీటీసీ భీమనపల్లి సైదులు, పట్టణ అధ్యక్షులు ఎరసాని దినేష్, ముచ్చపోతుల నరసింహ, బొమ్మగోని అనిల్, పగిళ్ల శీను, యూత్ అధ్యక్షుడు నక్క వెంకన్న, జాల చందు, నాగరాజు, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపిన మండల అధ్యక్షులు

**అడవిదేవులపల్లి, ఆగస్టు 30,( మనం న్యూస్ ):** మండల ప్రజలకు రాఖీ పౌర్ణమి రక్షా బంధన్ పండుగ పర్వదిన సందర్భంగా బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కూరాకుల చిన రామయ్య, మాజీ ఎంపీపీ కూరాకుల మంగమ్మ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం మండల కేంద్రం లో వారు మాట్లాడుతూ అక్కాతమ్ముళ్ల,అన్నాచెల్లెళ్ల అనుబందానికి ప్రతీక ఈ రక్షా బందన్ అని అన్నారు. ఈ మంచి అనుబంధాన్ని ఆప్యాయత ను పర్వదినాన్ని ఆనందంగా జరుపుకోవలన్నారు. రక్షా బందన్ పండుగను అన్నాచెల్లెళ్లు లేదా అక్కాతమ్ముళ్ల మధ్యన ప్రేమానురాగాలకు సూచకంగా ఈ పండుగను జరుపుకుంటారని తెలిపారు. అక్కతమ్ముళ్ల ,అన్నా చెల్లెల ఆత్మీయ అనుబంధానికి ప్రతీక అని సోదరుడు సోదీరిమణుల అనురాగానికి సంకేతమైన ఈ పండుగను కుటుంబ సభ్యులందరూ కలిసి సంతోషంగా జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు.

## గూడూరు నారాయణరెడ్డికి రాఖీలు కట్టిన మహిళలు



**బీబీనగర్: ఆగస్టు30, (మనం న్యూస్):** రఖీ పూర్ణిమ పండుగను పురస్కరించుకుని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గూడూరు నారాయణ రెడ్డికి భువనగిరి నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన ఆడపడుచులు తన నివాసంలో రాఖీలు కట్టి, పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నారాయణరెడ్డి మాట్లాడుతూ తనపై ప్రేమతో వచ్చి రాఖీ కట్టిన ఆడపడుచులకు అభినందనలు తెలిపారు. నియోజకవర్గ మహిళలకు అన్నగా ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భువనగిరి అసెంబ్లీ లోని వివిధ గ్రామాల మహిళలు, పార్టీ మహిళా విభాగం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన...మాజీ జడ్పిటిసి తాండూ సైదులు గౌడ్



**మాడుగులపల్లి ఆగస్టు 30 (మనం న్యూస్ ):** మాడుగులపల్లి మండల కేంద్రం చెరువుపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేముల గురువయ్య గుండెపోటుతో మరణించారు వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి తక్షణ ఆర్థిక సాయం 5000 వేల రూపాయలు క్వింట బియ్యం అందజేసిన చంద్రం ఫౌండేషన్ చైర్మన్ తిప్పర్తి మాజీ జడ్పిటిసి డాక్టర్ తండు సైదులు గౌడ్. ఈ కార్యక్రమంలో పాల్వాయి సాగర్ పాల్వాయి లచ్చయ్య తలమల్ల సైదులు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల గురువయ్య వేముల సందీప్ వేముల వెంకన్న మామిడి నాగయ్య వేముల భద్రయ్య వెంకన్న శంకర్ ఎల్లయ్య గ్రామస్తులు పెద్ద సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

## వట్టే జానయ్య పై అక్రమ కేసులు ఎత్తివేయాలి

### - మంత్రి జగదీశ్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేసిన నాయకులు



**నల్గొండ– ఆగస్టు 30 (మనం న్యూస్ ) :** నల్గొండ డీసీఎంఎస్ చైర్మన్ వట్టే జానయ్య యాదవ్ పై మంత్రి జగదీష్ రెడ్డి అక్రమ కేసులను పెట్టించినందుకు నల్లగొండ జిల్లా కేంద్రం బస్టాండ్ సమీపంలో యాదవ సంఘం నాయకులు మంత్రి జగదీష్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో వేదిక రాష్ట్ర యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి అల్లివేణి యాదవ్,జాతీయ యాదవ కుల పోరా సమితి జాతీయ అధ్యక్షుడు మేకల రాముల యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలక శ్రీనివాస్ యాదవ్ మాజీ కౌన్సిలర్ అల్లి సుభాష్ యాదవ్ గుండెబోయిన వెంకన్న యాదవ్ లోహిత్ యాదవ్ యూత్ అధ్యక్షుడు రాజు యాదవ్ బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మోడీ రాందేవ్ యాదవ్ జిల్లా అధ్యక్షుడు , గుండెబోయిన మల్లయ్య, గుండెబోయిన వెంకన్న యాదవ్, తిరుమల రవి యాదవ్ , కడారి కోటి, మేకల యాదయ్య, పృథ్వీ, శివ, టౌన్ ముంత ఆంజనేయులు వివిధ మండలాలు గ్రామాలనుంచి వచ్చినటువంటి యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ మండల కమిటీ ఎన్నిక



**మర్రిగూడ, ఆగస్టు 30, మనం న్యూస్ :**యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనారెడ్డి, జిల్లా అధ్యక్షులు రాజ రమేష్ యాదవ్ ఆదేశాల మేరకు మర్రిగూడెం మండలం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బేత వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ మర్రిగూడ మండల కమిటీ నియంమిచడం జరిగింది. యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు గా మామిడి గణేష్, సిరగోని శివ, మావిళ్ళ పరమేష్, ఆర్గనైట్ సెక్రెటరీ గా కారింగు దేవేందర్, ఉపాధ్యక్షులు గా సిలువేరు ధర్మ, వెంకటంపేట దశరథ, సిరిసవాడ ప్రకాష్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా కర్నాటి నాగార్జున నియమించారు. ఈ కార్యక్రమంలో మర్రిగూడ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముద్దం నరసింహ గౌడ్, కోశాధికారి కొట్టం శ్రీను, ఐతరాజు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## జీవో 59 లబ్ధిదారులు ప్రభుత్వానికి డబ్బులు చెల్లించాలి : తహశీల్దార్ సురేష్ కుమార్



**అడవిదేవులపల్లి, ఆగస్టు 30, (మనం న్యూస్ ):**అడవిదేవులపల్లి మండలంలో ప్రభుత్వ భూమిలో ఇండ్ల నిర్మాణాలు నిర్మించుకొని జీవో 59 క్రింద అర్జీలను సమర్పించిన వారు వారికి సంబంచిన రుసుమును చాలాన్ల ద్వారా చెల్లించాలని మండల తహసీల్దార్ సురేష్ కుమార్ పేర్కొన్నారు. బుదవారం మండల కేంద్రంలో జీవో 59 కింద దరఖాస్తులు చేసుకొన్నా అర్హులైన లబ్ధిదారుల ఇండ్లను ఆయన పరీశీంచారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశం ఆయన మాట్లాడుతూ, లబ్ధిదారులు మరో రెండు రోజుల్లో ప్రభుత్వం నిర్దేషిత రుసు%శీ%లను చలాన్ ల్ల ద్వారా చెల్లించాలని అన్నారు.లేని యడల ప్రభుత్వ నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు.అయన వెంట ఎంపీపీ బాలాజీనాయక్, ఆర్. ఐ రామకృష్ణ, తదితరులు ఉన్నారు.

# బస్టాండ్లో కిక్కిరిసిన ప్రయాణికులు

- రాఖీ పండుగ సందర్భంగా ఊర్లకు వెళ్తున్న జనం
- ఇబ్బంది పడ్డ ప్రయాణికులు



**నల్గొండ- ఆగస్టు 30 (మనం న్యూస్ ) :** రాఖీ పండుగ సందర్భంగా నల్గొండ ఆర్టీసీ బస్టాండు ప్రయాణికులతో కిక్కిరిసి పోయింది. ఈనెల 31 వ తారీకు గురువారం రాఖీ పండుగ ఉండడంతో బుధవారమే మహిళలు తమ సోదరులు ఉన్న గ్రామాలకు చాలామంది మహిళలు ప్రయాణం అయ్యారు. నల్గొండ ఆర్టీసీ బస్టాండ్ లో బుధవారం ఉదయం నుంచి రాత్రి వరకు ప్రయాణికుల రద్దీ కొనసాగింది. ఇసుక వేసిన కిందికి పడనంత జనం బస్టాండుకు వచ్చారు. నల్గొండ నుండి ఉమ్మడి జిల్లాలోని వివిధ గ్రామాలకు మండలాలకు వెళ్లే బస్సులు ప్రయాణికులతో నిండి పోయాయి. హైదరాబాద్కు వెళ్లే నాన్ స్టాప్ బస్సులు కూడా రద్దీగా కనిపించాయి. నాన్ స్టాప్ బస్సుల టికెట్లు ఇచ్చే కౌంటర్ దగ్గర కూడా ప్రయాణికులు బారులు తీరారు. రాఖి సందర్భంగా ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడిపించ కపోవడంతో ప్రయాణికులు ఇబ్బంది పడాల్సి వచ్చింది. రేపు 31 వ తేదీన కూడా ఇలాగే రద్దీ కొనసాగవచ్చని ఆర్టీసీ అధికారులు తెలిపారు. దీనితో పాటు ఆటోలకు ప్రైవేట్ టాక్సీ ల కూ కూడా మంచి డిమాండ్ ఏర్పడింది.

**- పెరిగిన రాఖీల ధరలు**

రాఖీ పండుగ సందర్భంగా చెల్లెలు సోదరుల కు కట్టే రాఖీల ధరలు కూడా ఈ సంవత్సరం విపరీతంగా పెరిగాయి. 20 రూపాయలు మొదలు ఐదు వందల రూపాయల వరకు రాఖీల ధరలు వాటి వాటి డిజైన్లు బట్టి ఉన్నాయి. విదేశాలకు పంపించే రాఖీలు కూడా ప్రత్యేకమైన డిజైన్లలో ఈసారి వ్యాపారులు తయారు చేశారు. నల్గొండ పట్టణంలోని ప్రకాశం బజారు, రామగిరి, బస్టాండ్ సెంటర్ హైదరాబాద్ రోడ్డు వస్త్రాలతో బజార్ బి టి ఎస్ లలో ప్రత్యేకమైన రాఖి షాపులు వెలిశాయి. దీంతో అనేక మంది మహిళలు చిన్నారులు రాఖీలు కొనడానికి ఆసక్తి కనబరుస్తున్నారు. ప్రకాశం బజార్ లో భారీగా ట్రాఫిక్కు సంబంధించినది. మిఠాయిలు స్వీటు దుకాణాల వద్ద, స్వీట్ సెంటర్ లో రద్దీ కొనసాగింది . రాఖీ పండుగ సందర్భంగా భారీగా సీట్లు కొనడానికి ఆసక్తి కనబరుస్తూ జనం భారీగా కొనుగోలు చేశారు.

# ప్రధాని నరేంద్ర మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం



**వలిగొండ, ఆగస్టు 30 (మనం న్యూస్):** ప్రియతమ నేత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశవ్యాప్తంగా గృహ అవసరాలకు ఉపయోగించబడే గ్యాస్ సిలిండర్ కు 200 రూపాయలు మరియు ఉజ్వల స్కీం కింద పొందిన మహిళలకు 400 రూపాయల చొప్పున తగ్గించినందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో మండల అధ్యక్షులు నాగెల్లి సుధాకర్ గౌడ్ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద, మధ్య తరగతి కుటుంబాలను దృష్టిలో ఉంచుకొని వంట గ్యాస్ సిలిండర్ ధర తగ్గించినందుకు నరేంద్ర మోడీకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతు దేశవ్యాప్తంగా ఉన్న అక్క చెల్లెలు అందరికీ మోడీ రక్షాబంధన్ కానుక ప్రధానమంత్రి ఉజ్వల యోజన లబ్ధిదారులకు 400 రూపాయలు సబ్సిడీ అందించడం పేదల పట్ల కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ నిబద్ధత నిదర్శనం అని అన్నారు. ఈ తగ్గింపు వల్ల ప్రయోజనం పొందుతున్న దేశంలో 33 కోట్ల మంది వంట గ్యాస్ వినియోగదారుల తరపున నరేంద్ర మోడీకి, కేంద్ర ప్రభుత్వానికి మరొకసారి ద. ́ న్య ఎా దా ల ు తెలియజేస్తున్నాము అని అన్నారు. వీరితో పాటు ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు, జిల్లా నాయకులు రాచకొండ కృష్ణ, స్థానిక ఉప సర్పంచ్ మైసోల్ల మచ్చగిరి, బచ్చు శ్రీనివాస్, బోల్ల సుదర్శన్, వార్డ్ మెంబర్ డోగిపర్తి సంతోష్ , మారోజు అనిల్ కుమార్, దయ్యాల వెంకటేష్, బీజేవైఎం మండల అధ్యక్షులు రేగూరి అమరేందర్ , మంద నరసింహ, పిన్నంటి నరేందర్ రెడ్డి, రాపోలు నాగయ్య, మాటురి కిట్టు, బర్ల మల్లేష్, బుంగ మట్ల మహేష్, శ్రీను, ఏర్రబోలు జంగయ్య, లోతుకుంట వార్డ్ మెంబర్ సంకబుడ్డి హరికృష్ణ , మందుల నాగరాజు , మైసోల్ల రమేష్, వీరచారి, శ్రీధం పాల్గొన్నారు.

## శ్రీ అభయ ఆంజనేయ స్వామికి జలాభిషేకం



**అడవిదేవులపల్లి, ఆగస్టు 30, (మనం న్యూస్ ):** మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలో నూతనంగా ప్రతిష్టిస్తున్న అభయ ఆంజనేయస్వామి విగ్రహానికి గ్రామస్తులు బుధవారం ఘనంగా జలాభిషేకం చేసినారు . గ్రామంలో భక్తులు , మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అభయ ఆంజనేయస్వామి విగ్రహానికి జలాభిషేకి తో పాటు ఆవు పాలతో అభిషేకం చేసినారు. భక్తులు స్వామి వారిని దర్శించుకొని భక్తి శ్రద్దలతో పూజలు చేసినారు. అనంతరం పండితులు ఆంజనేయ స్వామి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు .ఈ కార్యక్రమంలో అర్చకులు యడవల్లి అనంత కృష్ణ పాల్గొన్నారు.

## అదుపుతప్పి ఆటో బోల్తా పలువురికి తీవ్ర గాయాలు



**వేములపల్లి ఆగస్ట్ 30( మనం న్యూస్ ):** అదుపుతప్పి ఆటో బోల్తా పడి 8 మందికి తీవ్ర గాయాలైన సంఘటన బుధవారం మండలంలోని సల్కునూరు గ్రామ శివారులో చోటుచేసుకుంది. స్థానికులు,బాధితులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని రావులపెంట గ్రామానికి చెందిన రోజువారి కూలీ పనులు చేసుకునే 11 మంది కూలీలు తిప్పర్తి మండలం సర్వారం గ్రామంలో పత్తి చేనులో కలుపు తీసేందుకు బయలుదేరి వెళ్లారు. సాయంత్రం పని ముగించుకొని అదే ఆటోలో రావుల పెంటకు వస్తుండగా సల్కునూరు గ్రామ శివారులో ఆటో డ్రైవర్ అతివేగంగా నడుపుతూ మూల మలుపుల వద్ద అజాగ్రత్తగా నడపడంతో అదుపుతప్పి ఆటో బోల్తా పడింది. ఆటోలో ప్రయాణిస్తున్న కూలీలు మొండి కత్తి నాగమ్మ, శీల అంజమ్మ, షేక్ సాలెహ, ముక్క ఎలమంచమ్మ,పుట్ట మారమ్మ, పల్లె కమలమ్మ,ఇంద్రపల్లి లక్ష్మమ్మ, ఇంద్రపల్లి ధనలక్ష్మి గాయపడ్డారు.ప్రమాదాన్ని గమనించిన స్థానికులు 108 ఫోన్ చేయగా ఘటనా స్థలికి చేరుకున్న 108 వాహనంలో మిర్యాలగూడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతున్నారు. కాగా ఈ ప్రమాదంలో గాయపడిన కూలీలందరికీ 50 సంవత్సరాల పైబడిన వయసు వారు కావడంతో పాటు ఆటో డ్రైవర్ మైనర్ అని కూలీలు చెబుతున్నారు.

## నేడు రెండు పడకల గదుల నిర్మాణానికి సంబంధించి లబ్ధిదారుల ఎంపిక

**చింతపల్లి ఆగస్టు 30 (మనం న్యూస్):** చింతపల్లి మండల పరిషత్ కార్యాలయంలో రెండు పడకల గదుల నిర్మాణానికి సంబంధించి లబ్ధిదారుల ఎంపిక చేయనున్నట్లు తాసిల్దార్ శంషుద్దీన్ బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. లబ్ధిదారులందరూ సకాలానికి హాజరై ప్రభుత్వ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## అక్రమ అరెస్టులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం : గ్యార శేఖర్



**చిట్యాల, ఆగస్ట్ 30 (మనం న్యూస్ ):** బహుజన సమాజ పార్టీ చిట్యాల మండల పార్టీ అధ్యక్షులు గ్యార శేఖర్ మున్సిపాలిటీలో గల సిటీ ప్యాలెస్ దగ్గర ఉదయం టీ తాగుతున్న సమయం లో చిట్యాల పోలీస్ స్టేషన్ నుండి జీపులో వచ్చి అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది. బిఆర్ఎస్ పార్టీ తెలంగాణలో నియంతృత పాలన సాగిస్తుంది దీనికి నిదర్శనమే శాంతియుతంగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పిలుపు మేరకు నిరసన తెలిపేందుకు బయలుదేరిన బీఎస్పీ నాయకులను జాతీయ రహదారి ఇరువైపుల బీఎస్పీ కార్యకర్తలను బీసీ నాయకు లను బలవంతంగా దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ కు తరలిస్తున్నారు. రాజ్యాంగం కల్పించే హక్కులను హరించే పార్టీలకు రాబోయే రోజుల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్తారు పోలీసుల అక్రమ అరెస్టులు చేయ డాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అని . అరెస్ట్ అయిన బీసీ నాయకులను బీఎస్పీ నాయకులను బే షరతుగా విడుదల చేయా లని డిమాండ్ చేస్తున్న ఒట్టే జానయ్య గారి పై పెట్టిన కేసులను ఉపసహరించక పోతే ఆందోళన ఉద్రితం చేస్తాం అని గ్యార శేఖర్ అన్నారు.

## టీయూడబ్ల్యూజే హెచ్ -143 మండల నూతన కమిటీ

**అధ్యక్షులు గా కూరెళ్ల వెంకటేష్, ప్రధాన కార్యదర్శి గా ఈదునూరి కృష్ణ**





**మోత్కూర్ :** త ె ల ం గ ా ణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీయూడబ్ల్యూజే హెచ్ -143) మోత్కూర్ మండల నూతన కమిటీని బుధవారం మోత్కూర్ లో జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల గౌరవాధ్యక్షునిగా గుంటి అయిలయ్య, గౌరవ సలహాదారుగా దబ్బెటి రమేష్, జిల్లా కమిటీ సభ్యులుగా మోత్కూరు ప్రదీప్ శర్మ, పంగ నర్సింగరావు, అధ్యక్షునిగా కూరెళ్ల వెంకటేష్, ప్రధాన కార్యదర్శిగా ఈదునూరి కృష్ణ, ఉపాధ్యక్షులుగా వారాల రాకేష్, కూరెళ్ల విష్ణు, సహాయ కార్యదర్శిగా అవిశెట్టి యాదగిరి, కోశాధికారిగా బొడిగె శ్రీహరి, కార్యవర్గ సభ్యులుగా బోయిని వెంకటేష్, మోత్కూరు రమేష్, గోపాల్దాస్ సాయి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు వెంకటేష్ మాట్లాడుతూ ప్రభుత్వం జర్నలిస్టులను అన్ని విధాలా ఆదుకోవాలని, ఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు మంజూరు చేయాలని, హెల్త్ కార్డులు ఇవ్వాలని కోరారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని, తన ఎన్నికకు సహకరించిన యూనియన్ నాయకులకు, జర్నలిస్టులకు కృతజ్ఞతలు తెలిపారు.

## చలో హైదారాబాద్ను విజయవంతం చేయండి

**తిరులమలగిరి ఆగస్టు 30 మనం న్యూస్ః**

సెప్టెంబర్ 1న హైదారాబాద్లోని ఇంద్రపార్క్ వద్ద జరిగే మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని యుఎస్పిఎస్ నాయకులు సున్నపోజు సోమయ్య, చ ల్లగుంట్ల సోమయ్యలు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# అక్టోబర్ 2న జర్నలిస్టుల డిమాండ్స్ డే నిర్వహించాలి

## – మోత్కూర్ లో ఐజేయూ జాతీయ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డిని సన్మానిస్తున్న జర్నలిస్టులు

**మోత్కూర్ :** అక్టోబర్ 2న జర్నలిస్టుల డిమాండ్స్ డే గా నిర్వహించాలని, అదే రోజు మండల కేంద్రాల్లో జర్నలిస్టులతో సెమినార్లు, తహసిల్దార్ కార్యాలయాల్లో వినతిపత్రాలు అందజేత లాంటి కార్యక్రమాలు నిర్వహించాలని ఐజేయూ జాతీయ అధ్యక్షుడు కె.శ్రీనివాస్ రెడ్డి కోరారు. మోత్కూర్ ప్రెస్ క్లబ్ లో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం మీడియా రక్షణకు చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ప్రజలు, సమాజం కోసం పనిచేసే జర్నలిస్టులపై అక్రమ కేసులు, దేశద్రోహం లాంటి కేసులు పెట్టవద్దని డిమాండ్ చేశారు. మారిన మీడియా పరిస్థితులపై సమీక్షించి తగిన విధి విధానాలు రూపొందించడానికి ప్రభుత్వం మీడియా కమిషన్ వేయాలని, గతంలో ప్రింట్ మీడియాకు చట్టం ఉన్నప్పటికీ ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియా వచ్చిన తర్వాత మీడియా రక్షణకు చట్టం అనేది లేదన్నారు. జర్నలిస్టుల, మీడియా రక్షణకు చట్టం ఎంతో అవసరమన్నారు. ఈ కార్యక్రమం లో జర్నలిస్టులు కాయితాల నర్సిరెడ్డి, ఎస్ఎన్.చారి, వెలిమినేటి జహంగీర్, దబ్బెటి సోంబాబు, పంగ నర్సింగరావు, ఆకవరం శ్రీనివాస్, ఎండి.షాకీర్, కాపర్తి సైమన్, గుండు ప్రసాద్, వారాల రాకేష్, అవిశెట్టి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



# బి.ఆర్.ఎస్ పార్టీలో బి.జే.పి నుండి భారీ చేరికలు

**భువనగిరి, ఆగస్టు 30 (మనం న్యూస్):** తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్



చేసే అభివృద్ధి పనులను మరియు వారు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అదేవిధంగా భువనగిరి అభివృద్ధి కొరకు నిరంతరం శ్రమించే అభివృద్ధి ప్రదాత పైళ్ల శేఖర్ రెడ్డి చేసే అభివృద్ధిని చూసి ఆకర్షితులై వారు బుధవారం భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో 12వ వార్డు కౌన్సిలర్ ఊదరి లక్ష్మీ సతీష్ మరియు వారి అనుచరులతో, అభిమానులతో మరియు 13వ వార్డు నుంచి బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు నీలం రమేష్ వారి యొక్క అనుచరులతో భువనగిరి లో జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో 12, 13 నుంచి100 మంది చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు వివిధ హోదాలో ఉన్న నాయకులు అందరూ పాల్గొనడం జరిగింది.

# శ్రీ లక్ష్మీనరసింహ ఆటో యూనియన్ ఎన్నిక



**ఆత్మకూర్(ఎం), ఆగస్టు 30 (మనం న్యూస్):** శ్రీ లక్ష్మీనరసింహ ఆటో యూనియన్ ఆత్మకూరు మండలం లో బుధవారం యూనియన్ సమావేశం నిర్వహించడం జరిగింది. అందరు కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు గడ్డం గణేష్, ఉపాధ్యక్షులుగా దంతూరి గణేష్, కార్యదర్శి గట్టు శేఖర్, కోశాధికారి పంజాల కాశీనాథ్, సహాయ కార్యదర్శి కోల శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులచే ఎన్నుకోవడం జరిగింది.

# అర్హులైన వారందరికీ బీసీ బందు అందివాలి

## – భాజపా మండల అధ్యక్షుడు తడిసిన మల్లారెడ్డి



**ఆత్మకూరు(ఎం), ఆగస్టు 30 (మన న్యూస్):** యాదాద్రి భువనగిరిజిల్లా ఆత్మకూరు(ఎం) మండలంలో బీసీ కుల వృత్తులకు బీసీ బందు పథకం మండలంలో పక్కదారి పట్టిందని భాజపా మండల అధ్యక్షుడు తడిసిన మల్లారెడ్డి ఆరోపించారు. అధికార పార్టీ నేతలు, ఎంపీటీసీ సర్పంచులు సూచించిన వారికే ఇష్టానుసారంగా ఇచ్చారని అన్నారు. మండలంలో చెక్కుల పంపిణీ నుండే కారు పార్టీలో కలవరం మొదలైందన్నారు. ఇప్పటి వరకు అందించిన బీసీ ఆర్థిక సహాయం చెక్కులు మొత్తం బీఆర్ఎస్ పార్టీకి చెందిన వారికే రావడం, అది కూడా ఒక్కో గ్రామానికి రెండు, మూడే రావడం, దరఖాస్తు చేసుకున్న అర్హుల కంటే బిఆర్ఎస్ నేతలకే ఎక్కువ అని అన్నారు. బీసీల్లో ఏ ఆధారం లేకుండా కేవలం రెక్కల కష్టం మీద బ్రతికే పేదలను విస్మరించి పార్టీ నాయకులకు ఆర్థిక సహాయం అందివ్వడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. బీసీ బంధులో చెక్కులు అందుకున్న వారంతా బీఆర్ఎస్ క్రియాశీలక సభ్యులు కావడంతో గ్రామస్థాయి నుండి జిల్లా వరకు ప్రస్తుతం వారే ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి సంతోష్, రాఘవపురం గ్రామస్థులు నర్సిరెడ్డి, తిరుమలేశు, మహేష్, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి సంతోష్, వంగాల శ్రవణ్ కుమార్, మరుపాక మధు మరుపాక వెంకటేష్, మరుపాక స్వామి, గుండు అరుణ్ కుమార్, బంటు తిరుమలేష్,సోమా జానరెడ్డి, దాసరి మల్లా రెడ్డి, సుధాగాని శంకరయ్య, కూరెళ్ల మహేష్, మరుపాక మత్యగిరి, కూరెళ్ల తులసి దాస్, తోలుపు నూరి ఉదయ్ కిరణ్, మహమ్మద్ ఇంతియాజ్ పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి షాదీముబారక్ చెక్కుల పంపిణి

**ఆత్మకూరు(ఎం), ఆగస్టు 30 (మనం న్యూస్):** ఆత్మకూరు గ్రామ



పంచాయతీ పరిధిలో ఆడపిల్లల వివాహం చేసిన తల్లిదండ్రులకు ప్రభుత్వ కానుకగా ప్రతిష్టాత్మకంగా పంపిణీ చేస్తున్న కళ్యాణ లక్ష్మి శాదీముబారక్ చెక్కులను 10 మంది లబ్ధిదారులకు బుధవారం పంపిణీ స్థానిక తహశీల్దార్ అండాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జన్నాయికోడె నగేష్, ఎంపీటీసీ యాస కవిత ఇంద్రా రెడ్డి, మాజీ సర్పంచ్ బీసు చందర్ గౌడ్, జిల్లా రైతు సమన్వయ సమితి కో ఆర్డినేటర్ కోరే భిక్షపతి, ఆర్ ఐ చిప్పలపల్లి యాదగిరి, ఏఎస్ఓ జయంత్, మాద సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ సిలిండర్ ధర తగ్గించడం పై హర్షం వ్యక్తం చేసిన మహిళలు, బీజేపి శ్రేణులు



**ఆత్మకూరు(ఎం), ఆగస్టు 30 (మనం న్యూస్):** గ్యాస్ ధర తగ్గించడం పై హర్షం వ్యక్తం చేస్తూ కూరెళ్ల గ్రామ మహిళలు, బీజేపి పార్టీ నాయకులు గౌరవ శ్రీ ప్రధానమంత్రి నరేంద్రమోడీ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పుడు 1100 రూపాయలకు వచ్చే గ్యాస్ సిలిండర్ ధర 900 కే వస్తుందని, ఉజ్వల యోజన లబ్ధిదారులకు 700 రూపాయలకు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యుడు సుదాగాని శ్రీహరి, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి కందుల సంతోష్, బూత్ అధ్యక్షుడు నార్కెట్పల్లి సహదేవ్, కప్పల బాలరాజు, బోయిని నాగరాజు, బూరుగు శంకరయ్య సుధగాని

# ఘనంగా టీపీసీసీ ఉపాధ్యక్షులు చెరుకు సుధాకర్ పుట్టినరోజు వేడుకలు

## – ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ

**నల్గొండ –ఆగస్టు 30 (మనం న్యూస్ ) :** టి పి సి సి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ చెరుకు సుధాకర్ పుట్టినరోజు సందర్భంగా టీఎస్ యు బీసీ సంఘం ఆధ్వర్యంలో బుధవారం నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ హాస్పటల్లో బీసీ సంఘం జిల్లా నాయకులు దుదుకు లక్ష్మీనారాయణ టి ఎస్ యు విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు కొండేటి మురళి గారి చేతుల మీదుగా పేషంట్లకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ కెరటం 40సంవత్సరాల ఉద్యమ ప్రస్థానం ప్రత్యేక రాష్ట్రం కోసం పీడీ యాక్ట్ తో జైలు జీవితం అను నిత్యం వైద్యసేవలతో పేదల డాక్టర్ గా పేరున్న తెలంగాణ ఉద్యమ సేనని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు తీసుకు పోవడంలో ముందుండి తెలంగాణ రాష్ట్ర సాధనలో ముఖ్య పాత్ర పోషించిన డాక్టర్ చెరుకు సుధాకర్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు బీసీ సంఘం నాయకులు చందన్ కొల్లూరు సత్యనారాయణ రాజశేఖర్ లక్ష్మణ్ ప్రవీణ్ శంకర్ మహేష్ సతీష్ లింగయ్య తదితరులు పాల్గొన్నారు



# యాదవ సంఘం నాయకుల ముందస్తు అరెస్టు అప్రజాస్వామికం

**చండూరు– ఆగస్టు 30( మనం న్యూస్ ) :** ఉమ్మడి నల్గొండ జిల్లా



డీసీఎంఎస్ చైర్మన్ ఒట్టే జానయ్య పై నమోదు చేసిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని చండూరు మండల యాదవ సంఘం అధ్యక్షుడు ఆవుల అశోక్ డిమాండ్ చేశారు. బిఎస్పి ఆధ్వర్యంలోధర్నా చేస్తున్న యాదవ సంఘం నాయకులను ముందుగా అరెస్టు చేసి పోలీసు స్టేషన్ కు తరలించడం అప్రజాస్వామిక మని అన్నారు. బీసీలను అనగదొక్కుతున్న జగదీశ్వర్ రెడ్డికి వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం తప్పదని ఆయన హెచ్చరించారు.అరెస్టు అయ్యినవారిలో మండల ఉపాధ్యక్షుడు రాజు యాదవ్, కార్యదర్శి రాసాల రామస్వామి, చాపల వెంకటేశం, ప్రధాన కార్యదర్శి కడారి సైదులు యాదవ్ , ఆవుల మనోహర్, మండల సైదులు, దోటి మహేష్, సైదులు పాల్గొన్నారు.